క్లుప్తంగా

కేంద్రమంత్రిని కలిసిన కృష్ణారెడ్డి



కేంద్రమంత్రితో కృష్ణారెడ్డి

రామాయంపేట(మెదక్): కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకుడు తూముల కృష్ణారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పార్టీ సంబంధిత విషయాలపై తాను మంత్రితో చర్చించానని వెల్లడించారు. ఆయనవెంట నార్సింగి వార్డు సభ్యుడు నరేశ్ ఉన్నారు.

ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

మెదక్‌జోన్: విచారణ పేరుతో పోలీసులు దాడి చేయగా మృతి చెందిన పట్టణానికి చెందిన ఖాదీర్ ఖాన్ కుటుంబాన్ని ఆదివారం కాంగ్రెస్ పీసీసీ నాయకుడు సుప్రభాతరావు పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల అంజనేయులు, రమేశ్ రెడ్డి, శంకర్, చందుగౌడ్, మహేందర్ రెడ్డి, రమేశ్‌గౌడ్, ప్రేమ్ కుమార్, అల్లాడి వెంకట్, ఇతరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాల అందజేత



వాలీబాల్ కిట్ అందిస్తున్న నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పర్కిబండ, తుపాకుల పల్లి గ్రామాలకు చెందిన యువకుల కోసం శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా క్రీడాపరికరాలను స్థానిక నాయకులకు ఆదివారం అందించారు. ఈ సందర్భంగా మండల బీఆర్‌ఎస్ నాయకులు శ్రీరాం యువకులకు జెడ్పీటీసీ అందించిన వాలీబాల్, తదితర క్రీడా పరికరాలను అందజేశారు.

గ్రామ పరిశుభ్రతే లక్ష్యం



మనోహరబాద్(తూప్రాన్): మొక్కలకు నీళ్లు పడుతున్న యువకులు

మనోహరబాద్(తూప్రాన్): గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా నేచర్ ఐకాన్‌యూత్ గ్రామంలో వార వారం స్వచ్ఛభారత్ చేపడుతున్నారు. ఆదివారం 253వ వారం స్వచ్ఛభారత్ చేపట్టి గ్రామ హరితవనంలో ప్లాస్టిక్, చెత్త చెదారాన్ని తొలగించారు. అనంతరం మొక్కల పాదులను శుభ్రం చేసి, నీటిని పోశారు. గ్రామ యువకులు, చిన్నారులు సైతం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శివాలయాల సందర్శన



శివాలయాల సందర్శిస్తున్న తెలంగాణ వాసులు

చేగుంట(తూప్రాన్): సింగపూర్‌లో తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శివాలయాల సందర్శన కార్యక్రమం చేపట్టినట్లు సొసైటీ ప్రధాన కార్యదర్శి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామ ఎన్‌ఆర్‌ఐ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ కల్చరర్ సొసైటీ సభ్యులు సింగపూర్‌లోని 200 మంది తెలంగాణ వాసులకు ప్రత్యేక బస్సుల్లో 11 శివాలయాలను దర్శింపజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలుగా నడికట్ల భాస్కర్, ప్రవీణ్, విజ్జేందర్, కిషన్‌రావు, వివప్రసాద్, నల్ల భాస్కర్‌గుప్తా, బొందుగుల రాము, దుర్గాప్రసాద్‌లు వ్యవవహరించినట్లు ప్రశాంత్‌రెడ్డి చెప్పారు.

గుంతలను పూడ్చండి



దుబ్బాక-హబ్సీపూర్ రోడ్డులో ఏర్పడిన గుంతలు

దుబ్బాక: దుబ్బాక – హబ్సీపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. గుంతలు పూడ్చాలని ఎన్నిసార్లు కోరినా అధికారులు పట్టించుకోవడంలేదు. రాత్రి సమయంలో గుంతలు కనబడక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రాణ నష్టం జరుగక ముందే గుంతలను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

ఆలయాల్లో ఆకట్టుకున్న బండ్ల ప్రదర్శన



పెద్దశంకరంపేట(మెదక్): కొప్పోల్ ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం



నర్సాపూర్ రూరల్: ఆలయానికి వస్తున్న సునీతా రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



చిన్నశంకరంపేట(మెదక్): పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): దుర్గమ్మ ఆలయంలో..



రామాయంపేట(మెదక్): జాతరలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



గోమారంలో ..

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సోమేశ్వరాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బండ్లను ఊరేగించారు. ఆదివారం సోమేశ్వరాయంలో నిత్యపూజలతో పాటు సాయంత్రం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఎడ్లబండ్లను ఆలయం చుట్టూ తిప్పి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్, సొసైటీ వైస్ చైర్మన్ నగేష్, ఉత్సహ కమిటీ సభ్యులు రమేశ్‌గౌడ్, లక్ష్మాగౌడ్, బాబు, కుమార్, వెంకట్ తదితరులున్నారు. అలాగే మండలంలోని రుద్రారం సంగమేశ్వరాలయం వద్ద బండ్లను ఊరేగించారు. మండల కేంద్రంలోని సోమేశ్వరాలయం బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట హవేలిఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్, మాజీ ఏఎంసీ చైర్మన్ నరేందర్, రంగారావు, శంకరయ్య, రాజసింగ్ తదితరులు ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల శివాలయాల్లో ప్రత్యేక పూజలు ఉత్సవాలు నిర్వహించారు. రాంపూర్ అగ్రహారం శివాలయంలో శివుడికి అన్నపూజ నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, నాయకులు విశ్వేశ్వర్‌రావు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని పెద్దచింతకుంటలో దుర్గామాత జాతరలో భాగంగా ఘనంగా బండ్లు ఊరేగించారు. దుర్గామాత ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి ఒడి బియ్యం పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ నాగరాజ్, వార్డు సభ్యులు, జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని కొప్పోలు ఉమా సంగమేశ్వర దేవాలయానికి భక్తులు పోటెత్తారు. పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.

మహాశివరాత్రి పురస్కరించుకొని జాతర ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల నుంచి ఎడ్లబండ్లను భక్తులు అందంగా అలంకరించి ఆలయం చుట్టూ ఊరేగించారు ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. రెండు రోజుల ఉత్సవాల్లో భాగంగా వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. అలాగే గోమారంలోని గుట్టపై కొలువైన పురాతన రామేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం చేశారు. ఈ పూజ మహోత్సవంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ధర్మకర్త వేణుగోపాల్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అశోక్‌గౌడ్, పైడి శ్రీధర్ గుప్తా, లాయక్, విరేశ్, లక్ష్మీనర్సయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చండూర్ రామలింగేశ్వరస్వామి ఆలయం ఉత్సవాలు రెండోరోజు కొనసాగుతున్నాయి. సాయంత్రం గ్రామస్తులు తమ ఎద్దులను, బండ్లను అందంగా అలకరించి, గ్రామం చుట్టూ ఎడ్లబండ్లను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని పెద్దచింతకుంటలో దుర్గామాత జాతరలో భాగంగా బండ్లను ఊరేగించారు. సర్పంచ్ శివకుమార్ , ఉపసర్పంచ్ నాగరాజ్, వార్డు సభ్యులు, జాతర నిర్వాహకులు కలిసి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నాయకులు దుర్గామాతను దర్శించుకొని పూజలు నిర్వహించారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని చెట్లగొరారంలోని చెల్మనాయ స్వామివారికి రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరూ ప్రతాప్‌రెడ్డి గ్రామస్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్‌లు, మహిపాల్‌రెడ్డి, నర్సయ్య, మల్లేష్, నాయకులు పాల్గొన్నారు. లింగారెడ్డిపేట్ గ్రామ శివారులోని రాజరాజేశ్వరి ఆలయంలో ఆలయ ధర్మకర్త పెంటాగౌడ్, సర్పంచ్ సుగుణ ఆధ్వర్యంలో అమ్మవారి కల్యాణం వైభవంగా జరిగింది.

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో మల్లన్న ఉత్సవాల్లో భాగంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మల్లన్నను దర్శించుకున్నారు ఎంపీ వెంట జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీ సత్యనారాయణ, మండల రైతు బంధు అధ్యక్షుడు లింగారెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, ప్రధాన కార్యదర్శి రాజేశ్, పెద్ద తండా పార్టీ అధ్యక్షుడు బాషానాయక్, ఇతర ప్రతినిధులు తౌర్యానాయక్, రాజేందర్‌రెడ్డి, గణేశ్, యాదవ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఎడ్లబండ్లను ఊరేగిస్తున్న భక్తులు

నల్లపోచమ్మ ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్ల పోచమ్మదేవి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈఓ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు శివప్ప, రాజేష్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పూజలు చేశారు.

విరాళం



విరాళం అందిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని శ్రీరాయగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం తన తండ్రి జ్ఞాపకార్థం కొడుకు రూ. 30,120 విరాళం అందజేశారు. వెల్మకన్న పాఠశాలలో కొన్నేళ్ల పాటు దివంగత పొట్టిపల్లి వీరసంగయ్య హింది పండిత్‌గా విధులు నిర్వర్తించారు. అతని జ్ఞపకార్థం అతని కొడుకు అశోక్ ఆలయ అభివృద్ధికి రూ. 30,120 విరాళాన్ని ఆలయ భక్తమండలి సభ్యులకు అందజేశారు.

అంబేడ్కర్ చరిత్రను తెలుసుకోవాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్): నేటి యువత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చరిత్రను తెలుసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బస్వాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ మహనీయుల చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. పట్టణంలో త్వరలో అంబేడ్కర్ విగ్రహన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత, ఆత్మ చైర్మన్ రంగారెడ్డి, ఎస్ఐ కృష్ణమూర్తి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నరేష్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు లోకేర్ రెడ్డి, రామస్వామి, దర్గయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

‘ఉపాధి’లో కౌడిపల్లి నంబర్ వన్



చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలు

- మండలంలోని అన్ని గ్రామాల్లో పనులు చేస్తున్న కూలీలు
- గ్రామసభల ద్వారా పనుల ఎంపిక

కౌడిపల్లి(నర్సాపూర్): వ్యవసాయ పనులు పూర్తి అవడంతో మండలంలో ఉపాధిహామీ పథకంలో కూలీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామాల్లో వలసలను నివారించేందుకు గాను ప్రభుత్వం ఉపాధిహామీ పథకం ద్వారా పనులు కలిప్తుంది. దీంతో స్థానికంగా ఉంటు కూలీ పనులు చేసుకుంటున్నారు. గత సోమవారం నుంచి పనులు ప్రారంభం కాగా ప్రస్తుతం కౌడిపల్లి మండలం కూలీలకు పనులు కల్పించడంతో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంది.

జిల్లాలో మొదటి స్థానం..

- కౌడిపల్లి మండలంలో 12,503 జాబ్‌కార్డులు ఉన్నాయి.
- ఇందులో 5,463 జాబ్‌కార్డులు ఆక్టీవ్‌వా జాబ్‌కార్డులు ఉండగా ఇంకా 743 మంది ఆధార్ కార్డులు జాబ్‌కార్డుకు అనుసంధానం చేసుకోవాల్సి ఉంది.
- గత సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ పనులు ప్రారంభమయ్యాయి.
- జిల్లాలో 18,865 మంది కూలీలు పనులు చేస్తున్నారు.
- కౌడిపల్లి మండలంలో అత్యధికంగా 1,789 మంది కూలీలు పనులు చేస్తున్నారు. దీంతో ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించడంలో కౌడిపల్లి మొదటి స్థానంలో ఉంది.
- ఉపాధిహామీ ద్వారా కూలీలకు గిట్టుబాటు కల్పించేందుకు ప్రతీరోజు కూలీగా రూ. 256 చెల్లించనుంది.
- ఫీల్డ్ అసిస్టెంట్, మేట్ కూలీల సంఖ్య ఆధారంగా పనులు చేస్తే గిట్టుబాటు కూలీ వస్తుంది.

చెరువు, కుంటల్లో పూడికతీత పనులు..

ప్రస్తుతం ఉపాధిహామీ కూలీలకు ప్రస్తుతం చెరువు, కుంటల్లో పూడికతీత పనులు చేస్తున్నారు.

- చెరువు మట్టిని తవ్వి కట్టకు పోయడం పనులు చేస్తున్నారు.
- చెరువు మట్టి సారవంతంగా ఉంటుంది కాబట్టి అవసరం ఉన్న రైతులు పొలాలకు మట్టి తరలించాలనుకుంటే సొంతం ఖర్చుతో ట్రాక్టర్ ఏర్పాటు చేసుకోవాలి.
- కూలీలు కట్టకు వేసేమట్టిని ట్రాక్టర్‌లో నింపడం ద్వారా రైతులు పొలాలకు తరలించవచ్చు.
- దీనికి ప్రభుత్వం డబ్బులు చెల్లించదు. రైతులు ఖర్చులు భరించాలి

అందుబాటులో లేని ప్రథమ చికిత్స కిట్..

- ఉపాధిహామీ పథకంలో పనులు జగిగే ప్రదేశంలో ప్రథమ చికిత్స కిట్‌ను అందుబాటులో ఉంచాల్సి ఉంది. కాగా ఇంకా ఏర్పాటు చేయలేదు.
- దీంతో పాటు నీడ సౌకర్యం కల్పించాల్సి ఉండగా రెండు, మూడేళ్లుగా టెంట్ ఏర్పాటు చేయడం లేదు.
- కూలీలు మాత్రం ఉదయం పనులకు వెళ్లి మధ్యాహ్నం అయ్యే లోపు వచ్చేస్తున్నారు.
- అధికారులు స్పందించి, ప్రథమ చికిత్సకిట్, టెంట్ ఇవ్వాలని కూలీలు కోరుతున్నారు.

అన్ని గ్రామాల్లో పనులు ప్రారంభించాం



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీ పనులు ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల్లో ప్రతీ గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలకు తగ్గకుండా పనులు చేస్తున్నారు. కూకుట్లపల్లిలో అత్యధికంగా 285 కూలీలు పనులు చేస్తున్నారు. జిల్లాలో కూలీలకు పనులు కల్పించడంలో మొదటి స్థానంలో ఉన్నాం. పనులు అడిగి వారందరికీ పనులు కల్పిస్తాం. జాబ్‌కార్డు కలిగి కూలీలు ఆధార్‌నంబర్ అనుసంధానం చేసుకోవాలి.

– శ్రీనివాస్, ఎంపీడీఓ, కౌడిపల్లి



ఛత్రపతి అడుగుజాడల్లో నడవాలి



చేగుంట(తూప్రాన్): శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి హరీశ్‌రావు



నర్సాపూర్ రూరల్: కొండాపూర్‌లో..



నర్సాపూర్: ర్యాలీలో నాయకులు, యువకులు



శివ్వంపేటలో..



రేగోడ్(మెదక్): ప్యారారంలో ..



రామాయంపేటలో బైక్ ర్యాలీ చేస్తున్న వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికిలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ మత్స్య సహకారం సంఘం అధ్యక్షుడు చెల్లా కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శివాజీయూత్ సభ్యులు గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. అందరూ శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.

రేగోడ్(మెదక్): మండలంలో ఛత్రపతి జయంతి సందర్భంగా రేగోడ్‌లో యువకులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ప్యారారం, తాటిపల్లి, రేగోడ్ తదితర గ్రామాల్లో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలో హిందూ వాహిణి, యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యువకులు బైక్ ర్యాలీ నిర్వహించార

నర్సాపూర్: ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో పలు కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లి గోపి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రమేశ్‌గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్‌లతో పాటు నాయకులు పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బీజేపీ, ఏబీవీపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు రాజేందర్, యాదగిరి, ఓంకార్, శంకర్, ఆంజనేయులుగౌడ్, ప్రేంకుమార్, చంద్రయ్య, యువకులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటతో పాటు పలు గ్రామాల్లో ఛత్రపతి జయంతిని నిర్వహించారు. మండలంలోని పులిమామిడి గ్రామంలోని శివాజీ విగ్రహానికి మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని కొండాపూర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయపల్లి గోపి, నర్సాపూర్ బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, నర్సాపూర్ కౌన్సిలర్లు అశోక్‌గౌడ్, నర్సాపూర్ టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి శివాజీ విగ్రహానికి పూలమాలల వేశారు. రెడ్డిపల్లిలో సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, భరత్‌గౌడ్, యువకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు.

రామాయంపేట(మెదక్): శివాజీ జయంతి సందర్భంగా భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ, బీజేపీ కార్యకర్తలు, యువజన సంఘాల ప్రతినిధులు ఆదివారం రామాయంపేటలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి, తదితరులు శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, తదితరులు శివాజీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహన్ని ఊరేగించారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ఆయా గ్రామాల్లో యువకులు, యువజన సంఘాల కార్యకర్తలు శివాజీ చిత్రపటానికి నివాళులర్పించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఛత్రపతి జయంతిని నిర్వహించారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఊరేగించారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్, బొడ్మట్‌పల్లి, బర్దిపూర్, కుసంగి, కోరంపల్లి, దనూర, బొడగట్టు తదితర గ్రామాల్లో శివాజీ జయంతిని నిర్వహించారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు వివిధ గ్రామాల్లో శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో యువకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు నవీన్‌గుప్తా, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, బజిరంగ్ అంజి, గణేష్‌గౌడ్, అరుణ్‌కుమార్, లక్ష్మణ్, కుమార్ తదితరులు ఉన్నారు.